### జాతీయ అవార్డుల ఆహ్వానితుల్లో అమృతలత

నిజామాబాద్, నవంబర్ 3 (ప్రభాతవార్త ప్రతినిధి): శ్రీమతి ఇందిరాగాంధీ స్మారక చిహ్నంగా ఢిల్లీలోని 'గ్లోబల్ ఎకనమిక్ కౌన్సిల్' స్థాపించిన జాతీయ ఐక్యతా అవార్డు, బెంగుళూరు లోని ఇంటర్నేషనల్ ఇంటిగ్రిటీ, పీస్, ఫ్రెండ్షిప్ సొసైటీ స్థాపించిన 'ప్రియదర్శిని ఇందిర' అవార్డుల ప్రదానం సందర్భంగా నిర్వహించే సదస్సులకు హాజరుకావాలనీ నిజామాబాద్ విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి జి. అమృతలతకు ఆహ్వానాలు అందాయి. అవార్డు గ్రహీతల ఎంపికకోసం ఆమె పేరును సిఫారసుకు వీలుగా వ్యక్తిగత వివరాలు పంపాలని ఆ సంస్థలు కోరాయి.

**వార్త**

తేదీ: 4-11-1999

1/99

### రాష్ట్రస్థాయి క్రీడలకు ఆర్మూర్ విద్యార్థులు:

ఆర్మూర్ నవంబర్ 3 (ప్రభాతవార్త): ఆర్మూర్ విజయ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రధానోపా ధ్యాయురాలు కవిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి క్రీడోత్సవాలలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులు కిరణ్ కుమార్, శ్యామ్ సందీప్, నవీన్, సంధ్య కబడ్డీలో, నరేందర్ ఖోఖోలో, రహమాన్, నీతి, వాలీ బాల్‌లో రాష్ట్రస్థాయి క్రీడ లలో పాల్గొంటు న్నట్లు ఆమె చెప్పారు.

**వార్త**

తేదీ: 4-11-1999

2/99

### రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు :

(పొద్దు విలేకరి): ఆర్మూర్ నవంబర్ 10 నవంబర్ 6న నిజామాబాద్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఆర్మూర్ పట్టణంలోని విజయ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన యం. వినోద్ (10వ) 400 మీ 1500 మీ॥ పరుగు పందానికి గాను రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాస్థాయి గ్రామీణ వాలీబాల్ పోటీలు ఆర్మూర్‌లో నిర్వహించబడగా బాలికల పోటీ లలో విజయ్ పబ్లిక్ స్కూల్ ద్వితీయ స్థానంలో వచ్చింది. అందులో ఇద్దరు విద్యార్థులు రజితా దీప్తి, పి. ఇంద్రాణి నిజామాబాద్ తరపున రాష్ట్రస్థాయి గ్రామీణ పోటీలకు ఎంపికైనారు బాలుర విభాగంలో మొహినొద్దీన్ ఎంపికైనారు. జిల్లాస్థాయి. ఖో.ఖో. పోటీలలో ప్రశాంత్, సుమలతలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

జిల్లానుంచి నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలో పాఠశాల నుంచి ఓ. రమేష్ బాబు, ఎం. ఎ అశ్వక్, ఆర్. కిశోర్‌లు ఎంపికైనారు. ఎస్.ఎస్.టిసి. ఎస్.పి.డి.ఎ జిల్లాస్థాయి స్పోర్ట్స్ హాస్టల్‌కు జిల్లా తరపున విజయ్ పబ్లిక్ స్కూలుకు చెందిన అయేషా సిద్ధిఖి, ఆర్. కిషోర్ కుమార్, ఓ. రమేశ్‌బాబు, ఎం.ఎ అశ్వక్ ఎంపికైనారు. వీరు నవంబర్ 6 నుంచి నవంబర్ 9 వరకు జరుగుతున్న తుది (ఫైనల్) ఎంపికలో పాల్గొన డానికి విజయవాడకు వెళ్ళారు.

**పొద్దు**

తేదీ: 11-11-1999

3/99

---

### క్రిభ్‌కో గ్రామీణ కబడ్డీ పోటీల విజేత ట్రాన్స్‌కో:

నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 19 (న్యూస్ టుడే): కర్షక్ భారతి సహకార సంస్థ (క్రిబ్‌కో) నిర్వహణలో జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో రెండు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో .........మహిళల విభాగంలో విజయ్ హైస్కూల్ నిజామాబాద్ ఛాంపియన్ సాధించగా, ఆర్మూర్ విజయ్ హైస్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు శుక్రవారం సాయంత్రం జరిగిన ముగింపు ఉత్సవంలో బహుమతులందజేశారు.

తేదీ 20-1-2000

1/00

### సౌత్ ఇండియా సైన్స్‌ఫేర్‌కు ఆర్మూర్ విద్యార్థులు:

ఆర్మూర్, జనవరి 3 (ప్రభాతవార్త): జిల్లాస్థాయి సైన్స్ ఫేర్ 2000లో ఆర్మూర్ విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు దీక్షిత్, శ్రీ హర్ష ప్రథమ స్థానాన్ని పొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. కవిత ఒక ప్రకటనలో తెలిపారు.

కామారెడ్డిలో జరిగిన సైన్స్‌ఫేర్‌లో ఒక వినూత్నమైన విండ్‌మిల్ అనే పరికరాన్ని ప్రదర్శించడంతో నిర్వాహకులు ఈ నెల పాండిచ్చేరిలో జరిగే సౌత్ ఇండియా సైన్స్ ఫేర్‌కు ఎంపిక చేశారని ఆమె తెలి పారు.

**వార్త**

తేదీ: 4-3-2000

2/00



మరణం: తేదీ 3-5-2000

కీ॥శే॥ శ్రీమతి పెద్ద సాయమ్మ

W/o ఎర్రొల్ల రాములు (కుదావన్‌పూర్)

గత 20 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను తన కంటికి రెప్పలా చూసుకుని- విధి నిర్వహణలో తుదిశ్వాస వరకూ తన సేవలనందించిన ఆయా శ్రీమతి పెద్ద సాయమ్మ గారికి బాష్పాంజలితో...

- స్టూడెంట్స్, స్టాఫ్ & మేనేజింగ్ కమిటీ
విజయ్ హైస్కూల్, ఆర్మూర్.

### సెవెన్త్‌లో వి.పి.యస్‌కు జిల్లాస్థాయిలో రెండు ర్యాంకులు :

ఆర్మూర్, మే 22 (ప్రభాతవార్త): గత నెలలో జరిగిన ఏడవ తరగతి పరీక్షల్లో ఆర్మూర్ మండలస్థాయిలో ఆర్మూర్ విజయ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకు న్నారు. జిల్లాస్థాయిలో ప్రకటించిన ఏడవ తరగతి ఫలితాల మొదటి పది ర్యాంకుల్లో జిల్లాస్థాయిలో నాల్గవ ర్యాంకు సాధించిన డి.సుష్మ 548 లతో ఆర్మూర్ మండలంలో ప్రథమ ర్యాంక్ సాధిం చింది. అలాగే ఇదే పాఠశాలకు చెందిన శ్రీ. హర్ష 545 జిల్లా స్థాయిలో ఐదవ ర్యాంక్, ఆర్మూర్ మండల స్థాయిలో ద్వితీయస్థానం పొందారు.

**వార్త**

తేదీ : 23-5-2000

3/00

## About the school......

ఇంగ్లీష్ మీడియం మోజులో తెలుగుని నిర్లక్ష్యం చేసే ( ముఖ్యంగా రైటింగ్ విషయంలో) స్కూళ్ళని చూసాను. అలాగే ఇంగ్లీష్ మీడియం స్టూడెంట్స్ అయి వుండీ తెలుగులో మాట్లాడుకునే పిల్లల్నీ చూసాను. కానీ 'విజయ్'లో చదువుకున్న మా బాబు మాత్రం ఇంగ్లీష్ చక్కగా మాట్లాడటమే కాదు... తెలుగు చక్కగా రాయగలడు కూడా ! ఈ చలువ 'విజయ్'దే.

-కళ్యాణి, ఆర్మూర్